# మ్యాన్ హెూల్ మర్చిపోయారు.

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

గత కొన్నిరోజులనుండి మున్సిపల్ అధికారులు నిర్లక్య ధోరణి ఆవలంబిస్తున్నారు. అసలే ఇరుకు రోడ్లు దానికి తోడు అధికారులు మన్వ్హోల్స్ మూతలు తీసి వదిలేస్తున్నారు. అంబర్పేట్ నియోజకవర్గం లోని ప్రేమ్నగర్ రిషి ప్రైమరీ స్కూల్ ముందర డ్రైనేజీ తవ్వి దాని మీద మూతలు వేయడం మర్చిపోయారు. ఒంటి పూట బడులు ఉన్న కారణంగా చిన్న పిల్లలు ఇబ్బదులు పడుతున్నారు. పిల్లల తల్లి తండ్రులు పిల్లలని స్కూల్ కు తీసుకు రావడానికి భయపడుతున్నారు. ఇరుకు గా ఉన్న రోడ్లలో ఇంకెన్ని రోజులు ఈ బాధలు అనీ విద్యార్థుల తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మ్యాన్ హెూల్ పనులు జరిగే విదంగా అధికారులు చూడాలని వారు కోరుచున్నారు.



# వాహనాలతో చిక్కులు... ఎలా వెళ్ళాలి అంటే దౌర్జన్యం...

## పాదాచారులు ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

అంబర్పేట్ నియోజకవర్గం లోని ప్రేమ్నగర్ లోనీ శివాలయం రోడ్డులో రోజు రోజుకి వాహనాలు రోడ్ల పై పార్కింగ్ చేయడం తో పాదాచారులు ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదేమిటని అడుగుతే దౌర్జన్యానికి దిగుతున్నారు. అసలే ఒంటి పూట బడులు ఇరుకైనా రోడ్లు దానికి తోడు ఈ పార్కింగ్ ల గొడవ సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అత్యవసరంగా ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్ కు వెళ్ళాలి అన్నా అంబులెన్సు కూడా రానీ పరిస్థితి ఇక్కడ ఉన్నది. అదే విధంగా ఆటో లు కూడా వెళ్లలేని ఇరుకైనా రోడ్లు ఉన్నాయి. స్కూలు లో అనుకోని పరిస్థితి లో ఏదైనా ప్రమాదం జరిగితే అగ్ని మాపక వాహనం కూడా వెళ్లలేని స్థితి లో ఉన్న ఈ రోడ్లలో వాహనాలు నిలుపడం అనేది దినచర్యగా నడుస్తున్నది. ఈ విషయం డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ కు విన్నవించిన్నా నిమ్మకు నీరేతినట్టుగా వ్యవహారిస్తున్నారని స్థానికులు వాపోయారు. ప్రేమ్నగర్ ప్రాంతానికి నియోజకవర్గం ఏం ల్ ఏ కాలేరు వెంకటేశ్వర్లు ఏం ల్ ఏ గా గెలిచిననుండి ఇంతవరకు ఈ బస్తిలకు వచ్చిన పాపాన పోలేదు. ఓట్ల కోసం అయితే వచ్చాడు కానీ సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయ్ అని బస్తీ వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఏం ల్ ఏ ఈ పార్కింగ్ సమస్యను తొలగించేలా అధికారులను ఆదేశించాలని స్థానిక బస్తీ ప్రజలు కోరుచున్నారు. వేచి చుడాలిమరి..?





# ఏబీవీపి ఓయూ శాఖ ఆధ్వర్యంలో ఎఐకీఐశేఎఎ డా.కడియం రాజన్న గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ, ఉద్యమ ధృవతార స్వర్గీయ జాతీయవాది డా. కడియం రాజన్న వర్ధంతి సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి నాయకులైన డా.రామకృష్ణ, డా.కళ్యాణ్ నాయక్, డా.వీరబాబు, డా.శ్రీను నాయక్ విద్యార్థి నాయకులు శ్రీహరి,జీవన్ మాట్లాడుతూ 108 రోజులు పాటు నమ్మిన సిద్ధాంతం కోసం జైలు జీవితాన్ని అనుభవించిన ఎన్నడూ ప్రలోభాలకు లొంగకుండా జాతీయవాద సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసినటువంటి గొప్ప విద్యార్థి నాయకుడు కడియం రాజు అని అన్నారు. దాదాపు 25 సంవత్సరాలు ఏబీవీపీ సంఘ్ పరివార్ సంస్థలతో అనుబంధం రాజుది మిర్యాలగూడ దగ్గర కొత్తగూడెం గ్రామంలో సామాన్య దళిత కుటుంబంలో జన్మించి కళాశాల స్థాయి నుంచి జాతీయ భావాలకు ఆకర్షితుడై ఏబీవీపీ లో క్రియాశీలకంగా పనిచేస్తూ %వ% ఏబీవీపీ జాతీయ కార్యదర్శి కూడా సేవలందించారు ఒకవైపు పేదరికం వెక్కిరిస్తున్న చదువులో కూడా రాణిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో చరిత్ర విభాగంలో డాక్టరేట్ సంపాదించారు.విద్యార్థుల పక్షాన ఎల్లవేళలా గొంతెత్తుతూ యూనివర్సిటీ భూముల పరిరక్షణకై ఇలా ప్రతి విషయంలో కడియం రాజన్న చురుగ్గా పాల్గొంటూ యూనివర్సిటీ లో తనదైన ముద్ర వేశాడు అని అన్నారు. గురుకుల,సంక్షేమ విద్యార్థుల సమస్యలపై కోర్టులో పిల్,తులసి బిల్డర్లు వలలో నుండి ఉస్మానియా యూనివర్సిటీ భూముల రక్షణలో,తెలంగాణ ఉద్యమం సమయం లో ఇలా ప్రతి విషయాన్ని గుర్తు చేశారు.తన మన భేదం లేకుండా ఎవ్వరు సమస్య ఉందన్న దాని పరిష్కారానికై చివరివరకూ నిలిచేవాడు.ప్రతిఒక్కరిని కలుపుకుపోతు అందరికీ అప్తుడయ్యాడని యూనివర్సిటీ లో ఒక చెరగని ముద్ర వేశాడని అన్నారు.కడియం రాజు ఉస్మానియా యూనివర్సిటీకి చేసి సేవలకు గానీ యూనివర్సిటీ లో ఏదో ఒక బ్లాక్ లేదా బిల్డింగ్ కి కడియం రాజన్న పేరు పెట్టాలని వారి యూనివర్సిటీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నాయకులు, యూనివర్సిటీ ఏబీవీపీ నాయకులు మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్లో ఘనంగా బీజేపీ పార్టీ శ్రేణులు ఆద్వర్యంలో నరేంద్రమోడీ,మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ లో , బీజేపీ సీనియర్ నాయకులు అంజి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కి మరియు మంద కృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో అంజి మాదిగ మాట్లాడుతు ఎంఆర్పిఎస్ 30 ఏండ్ల పోరాటం ను ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి మాదిగ ఉప కులాల కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తో, మా పోరాటం విజయవంతం కావడం వెనుక బీజేపీ, ప్రధాని మోడీ గారి కృషి ఉండడం మా మాదిగ కులాల అదృష్టం గా భావిస్తు వారికీ, మా మాదిగ జాతి ముద్దు బిడ్డ, మా నాయకుడు కృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, జిల్లా నాయకులు పోతగాని గోపాల్ గౌడ్,రాగిరి మోహన్ రెడ్డి, ప్రకాష్, ఉప్పల్ మహిళా కన్వీనర్ అనితా రెడ్డి, చంద్రమౌళి,అభిషేక్ గౌడ్,శ్రీధర్ రెడ్డి,రవికాంత్, గోపి,రాజిరెడ్డి, ఉదయ్,వరలక్ష్మి, ప్రవీణ్, ప్రతాప్ రెడ్డి, ఆనంద్, కృష్ణ, బాలు, శేఖర్, చారీ, మొదలగు వారు పాల్గొన్నారు.





# ఉద్యమ కారులతోనే తెలంగాణ సాధ్యం

## ..టి యూ జె ఏ సి చైర్మెన్ యాదగిరి

**తెలంగాణా వీణా హైదరాబాద్**

ఎన్నో ఉద్యమాలు చేసి, కొట్లాడి తెచ్చు కున్న తెలంగాణా లో ప్రా ణాలకు తెగించిన ఉద్యమ కారులనే నేడు మరిచి పోయారని తెలంగాణా ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి పేర్కొన్నారు. ముషీరాబాద్ లోని రంగానగర్ కమ్యూటీ హాల్ లో నిర్వహించిన టి యు జె ఏ సి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడారు. వేలాది మంది ఉద్యమ కారులు రోడ్ల పై ఉద్యమాలు. చేసి, ఎంతో మంది తెలంగాణా కోసం ప్రాణాలు త్యాగం చేశారాని, కానీ వీరిని ఏ మంత్రులు, కనీసం గుర్తు చేయడం లేదు.తమ కార్యాలయకు కూడా రానివ్వడం లేదన్నారు. మహిళా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకుల తో పాటు అన్ని సంఘాల నాయకుల ఉద్యమం తోనే నేడు తెలంగాణా సాధించినా, ఎంతో మంది అరెస్ట్ అయి, జైలు పాలయ్యారని, 50వేల మందికి పైగా అరెస్ట్ అయ్యారని, ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు.ఇదొక దుర్మార్గపు పాలన,నేడు బి జె పి, తో పోరాటాలు ప్రారంభమవుతున్నాయని, నేడు ముదున్నర లక్షల ఇండ్లకు కనీసం లక్ష కూడా సాధించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది న్నరలో ఒక్క ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. రాష్ట్రం లో భూములు అమ్మడం కబ్జాలు చేయడం తప్ప, తెలంగాణా కు ఎన్ని కోట్లు కేటాయించారు. ప్రజలు తిరగబడుతున్నారు, అనే ఆలోచన ఎందుకు రావడం లేదని ఓ యూ. జె ఏ సి చైర్మెన్ ఆరోపించారు. గ్రాడ్యుయేట్ చదువుకునే వారి కుటుంబం గడువలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సత్యం, వా రసి గూడ జే ఏ సి నాయకులు యాదగిరి జెనరల్ సెక్రెటరీ రాం రెడ్డి, సికింద్రాబాద్ కాంటోన్మెంట్ అధ్యక్షులు సునీత, తార్నాక జే ఏ సి నాయకులు సుందర్ నాయుడు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






# మూడు దశాబ్దాల మాదిగల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ కల సాకరమైంది.

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడంపై ఎమ్మార్పిఎస్, మాదిగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లాలాపేటలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళ్లు అర్పించి పాలాభిషేకం నిర్వహించారు. స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దాదాపు ఎమ్మార్పిఎస్ అధినేత మందా కృష్ణమాదిగ నాయకత్వంలో చేపట్టిన మూడు దశాబ్దాల ఎస్సీ రిజర్వేషన్ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ కళ సాకరమైందన్నారు. వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన మాదిగ అమవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. సామాజిక న్యాయం కోసం మాదిగల పక్షాన నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి ముగింపు పలుకడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల గీతాదయాకర్రావు, కుమార్ షాను, వీరబాబు, జంగం యాదగిరి, ప్రభాకర్, బిక్షపతి, స్వామి, సుధాకర్, గౌతం, గిరి, అనసూయమ్మ, కిరణ్, అశోక్, విజయ్, రమేష్, సౌలు తదితరులున్నారు.






# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## టెలఅవీవ్పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు-తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా

**గాజా,మార్చి20(తెలంగాణ వీణ):**

ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

